నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

జడ్జీ, కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లా ఎస్పీ జానకి ధరావత్ జిల్లా జడ్జి శ్రీ పాపిరెడ్డి ని , కలెక్టర్ విజియెందిర బోయ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.





జిల్లా ఎస్పీగా జానకి ధరావత్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా ఎస్పీగా జానకి ధరావత్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో హర్షవర్ధన్ ఎస్పీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా ఉంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




మంత్రివర్గంపై ఆశలు

- గతంలోనూ రెండు మంత్రి పదవులు
- నామినేటెడ్ పదువుల కోసం పైరవీలు
- గతంలో మాట ఇచ్చారని నిలదీత
- ఎటూ తేల్చుకోలేని అదిష్టానం
- ఆశావాహుల మంతనాలు

ఆధినాయకత్వంపై ఒత్తిడీ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రేపో మాపో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనే ఊహా గానాలు ఊపందుకుంటున్నాయి. ఏవిదంగా చూసినా... ఉమ్మడి జిల్లాలో రెండు మంత్రి పదువులు రావాలి. ఇప్పటికే వెలమ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బీసీ సమాజిక వర్గాఃకి చెందిన వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. గతంలో సీఎం జిల్లా పర్యటన సందర్భంగా ఆయన ముధిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి వర్గంలో చోట్టు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చినహామీ నిలబెట్టుకుంటే మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బెర్త్ ఖాయం అని పలువురు చర్చించుకుంటున్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటు నామినేటెడ్ పోస్టుల బర్తీ విషయంలోనూ... ఆశలు పెంచుకున్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సందర్భంగా నాయకులకు అదిష్టానం నామినేటెడ్ పోస్టులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ అమలు చేయాలని పలువురు నాయకులు కోరుతున్నారు. మంత్రి వర్గ విస్తరణపై ఎమ్మెల్యేలు ఆశలతో ఉన్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించగానే సింగిరెడ్డి నీరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది. అయితే శ్రీనివాస్‌గౌడ్ నిర్వహించిన ఆబ్కారీ టూరిజం శాఖను ఇదే జిల్లాకు చెందిన జూపల్లి కృష్ణారావుకు అప్పగించారు. ఇక నీరంజన్‌రెడ్డి నిర్వహించిన వ్యవసాయ శాఖ ఇప్పటికే కేటాయించారు. ఇప్పుడు బీసీ ఎమ్మెల్యేలు ఇద్దరు ఉన్నారు. షాద్‌నగర్, మక్తల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఇస్తారనే చర్చ సాగుతోంది. ఇంకా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ , మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సైతం మంత్రి వర్గంలో సీటు కల్పిస్తారనే ఆశతో ఉన్నారు.ఇక నామినేటెడ్ పోస్టుల విషయం లోనూ.. రబస జరగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆశావాహులు బలంగానే ఉన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలవగాలి రాఘవేందర్‌రాజు, రాధా అమర్, ఎన్‌పీ వెంకటేష్, సురేందర్‌రెడ్డి, వినోద్, సంజీవ్ ముదిరాజ్, పెద్దవిజయ్‌కఃమార్ సిరాజ్, లక్ష్మన్‌నాయక్‌లు పోటీలో ముందు వరసలో ఉన్నారు. అయితే ఇప్పటికే ఎమ్మెల్యే ఎదుట బాహా బాహీకి దిగినట్లు తెలుస్తోంది. ఎలక్షన్‌లో మేము అంటే మేమే గెలిపించామని చెబుతూ... సవాల్ విసురుతున్నారు. ఎమ్మెల్యే స్థాయి దాటి మాట్లాడటంతో ఇటు యెన్నం అటు అదిష్టానం సైతం ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. వనపర్తి జిల్లాలో మాజీ మంత్రి చిన్నారెడ్డికి ఇప్పటికే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. ఇంకా శంకర్‌ప్రసాద్, సతీష్, వంశీ తధితరులు ఉన్నారు. ఇక గద్వాలలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యతో పాటు పలువురు ఆశావాహులు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.



నాగర్‌కర్నూల్‌లో ..

నాగర్‌కర్నూల్‌లో నిజాయితీగా పనిచేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నామినేటెడ్ పోస్టుకు అర్హులుగా ఉన్నారు. మూడు ఏళ్ల క్రితం నుండే ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆయన కల్వకుర్తిలో సమాంతర కార్యక్రమాలు చేశారు. విద్యవైద్యంలో అయన చేయని సేవ లంటూలేవు.గ్రామాలలో సీసీ రోడ్లు దేవాల యాల పునరుద్ధరణ, యువతకు ఉపాధితో పాటు ఉద్యోగ అవకా శాలు పేదలకు గృహ నిర్మాణం ఇలా ఎన్నో కార్యక్ర మాలు చేశారు. కల్వకుర్తి నుంచి నామినేటెడ్ పోస్టుకు అవకాశం కల్పించాలని నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

చదువుతో పాటు ఆరోగ్యం అవసరం

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం అవసరమని, ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలోని మాడ్రన్ హైస్కూల్లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం అవసరమని, ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి భవిష్యత్తు జీవిత లక్ష్యాలను అడుగుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత మార్గంలో ఉండాలని, జీవిత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ , జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు , ఉపాధ్యాయులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హౌసింగ్ బోర్డు కాలనీలో కాంట్రాక్టు వర్కర్ గా పనిచేస్తున్న చంద్రయ్య విధులు నిర్వహిస్తూ మరణించాడని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏనుగొండ గ్రామానికి చెందిన చంద్రయ్య బుధవారం లెట్రిన్ శుభ్రం చేస్తూ వాసనతో గుంతలో పడి చనిపోయాడని తెలిపారు. ఆయనకి భార్య బాలమ్మ, కూతురు, కుమారుడు ఉన్నారని పేర్కొన్నారు. నిరుపేద దళిత చంద్రయ్య మీదనే ఆధారపడి కుటుంబం బతుకుతుందని ప్రభుత్వ పరంగా బాధితకుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మునిసిపాలిటీ నుంచి రూ.5 లక్షలు చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనకి రావలసిన పీఎఫ్ ఇన్సూరెన్స్ బకాయిలు మొత్తం తక్షణం చెల్లించాలని మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, నాయకులు బాలరాజులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పీఎఫ్ ఖాత నుంచి వచ్చే బెనిఫిట్స్ మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడం భావ్యం కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, సింగల్ విండో డీసీసీబీ అధ్యక్షులు కోరమోని వెంకటయ్య, బండ మీద పల్లి కౌన్సిలర్ యాదగిరి గౌడ్, పురుషోత్తం తదితరులు సంఘటన ప్రదేశానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, ప్రతి వర్కర్‌కు ఎస్బీఐ ఇన్సూరెన్స్ ,పోస్టల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పది లక్షలది చేయించాలని మునిసిపల్ అధికారులకు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలి

- విద్యార్థి సంఘాల నాయకులు
- 22న విద్యార్థుల మార్చ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, నీట్ అవకతవకలపై సమగ్ర విచ్ఛేసిన జరిపించాలని, నీట్ రీ ఎక్జమ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలో విద్యార్థుల మార్చ్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. గురువారం జిల్లా కేంద్రంలో సమావేశమైన ఎస్ ఎఫ్ ఐ, పీడీఎస్ యూ, ఎస్ ఎస్ యూఐ, ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం స్పందించి 24 లక్షల మంది రాసిన నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నీట్ లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు, కళాశాల యజమాన్యం స్పందించి విద్యార్థులు మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కొనసాగుతున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. గురువారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలు గ్రూపుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ వివరాలను వివరించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టారని, ఆయా కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా తెలుగు అకాడమీ నుంచి పాఠ్యపుస్తకాలు కళాశాలలకు నేరుగా అందజేయబడ్డాయని పేర్కొన్నారు. వాటిని గ్రూపుల వారీగా విభజించి కళాశాల లైబ్రేరియన్లు లేదా ఇన్‌చార్జ్‌లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి డీఐఈఓ డా.శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఉచిత పాఠ్యపుస్తకాలు కేవలం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మాత్రమే ఇవ్వబడుతాయని, రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అకాడమీ ద్వారా నేరుగా కళాశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని అన్నారు. రెండవ సంవత్సరం మొత్తం 3426 మంది విద్యార్థులకు, ప్రథమ సంవత్సరం దాదాపు 5500 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల బోధనలో పాఠ్యపుస్తక పఠనం , అభ్యసనంపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు అధ్యాపకుల సేవలను సకాలంలో సద్వినియోగం చేసుకొన్ని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నుజ్హత్, అధ్యాపకులు మాధురి, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.



నీట్ పరీక్ష లీకేజీ దారులను శిక్షించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - మహబూబ్ నగర్

పరీక్ష లీకేజీ దారులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రాములు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష లీకేజీ ఘటనపై జిల్లా కార్యాలయం నుంచి నిరసన ప్రదర్శనగా తెలంగాణ చివరస్త చేరుకొని ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మెడికల్ విద్య అభ్యసించాలనుకుంటున్న విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఎన్ టీ ఏ (నీట్) జాతీయస్థాయిలో ఎంట్రన్స్ పరీక్షలో పేపర్లను గుజరాత్, బీహార్ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు పరీక్షకు ముందు రోజే మే 4న పేపర్ లీకేజ్ కి పాల్పడి ,ఒక్కో విద్యార్థి దగ్గర 30 నుంచి 50 లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. దీంతో ప్రతిభగల విద్యార్థులు నష్ట పోయారని ,లీకేజీ తో 720 మార్కులు 100శాతం సాధించడం జరిగిందని వాపోయారు. .తక్షణమే నీట్ పరీక్షలు రద్దుచేసి రీఎంట్రీ పరీక్షలు నిర్వహి ంచాలని, లీకేజీకి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమన్నారు. ఎన్ టీ ఏ ఏర్పాటే ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు లాభం చేకూర్చడమనే మొదటి నుంచి వామపక్షాలు ప్రధానంగా సీపీఐ(ఎం) హెచ్చరిం చిందని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఒకే పరీక్ష విధానం ఉండాలని, బీజేపీ దేశంపై రుద్దడం వల్లే ఈ రకమైన లీకేజీలకు కారణమవుతుందని అన్నారు. వైద్య విద్య అభ్యసించాలనే విద్యార్థులకు రాష్ట్రాల స్థాయిలోనే పరీక్ష విధానానికి అనుమతించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని ఎన్నికల ముందు ఎలక్ట్రోల్ బాండ్స్ కుంభకోణం, ఎన్నికల రిజల్ట్ రోజే విద్యారంగంలో నీట్ కుంభ కోణానికి పాల్పడిందని ధ్వజమెత్తారు. తక్షణమే నీట్ ని రద్దుచేసి రాష్ట్రాలె పరీక్ష జరుపుకునే రకంగా పరీక్ష విధానానికి అనుమతించాలని, లీకేజీకి కారణమైన బీజేపీ నాయకులను ఎన్టీఏ అధికారులను అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందులో సీపీఐ(ఎం)టౌన్ కార్యదర్శి బోలె చంద్రకాంత్, రాజ్ కుమార్ , భరత్ ,నందు ,కమరలి, జాంగిర్, భగవంతు,మాణిక్యంరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రిన్సిపల్ వెంకటయ్య



నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలోనే అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంక టయ్య తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కళాశా లలో అన్ని సదుపాయాలు కల్పించిందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలోని అడ్మిషన్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అక్తర్, సుగ్నేష్ , జనార్ధన్, చరణ్ , నర్సింహులు , శంకర్ , నవీన , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో ..
అర్చకులను భాగస్వామ్యం చేయాలి

- జిల్లా దూప, దీప నైవేద్య అర్చక సంఘం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దూప, దీప నైవేద్య అర్చకులకు భాగస్వామ్యం చేయాలని జిల్లా దూప, దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు జంగం మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం నూతన కార్యాలయాన్ని గురువారం గురుపాదయ్య ప్రారం భించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ దూప, దీప నైవేద్య అర్చకులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డ్ లు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర ధూప , దీప నైవేద్య అర్చక సంఘం అధికార ప్రతినిధి గాండ్ల రవి గత ఐదు నెలల నుంచి పెండింగ్లో ఉన్న అర్చకుల వేతనాలు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అర్చకుల పిల్లల చదువులకు, ఉపనయనాలకు ఆర్థికంగా చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్.కృష్ణయ్య, దూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గాండ్ల రవి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మహేష్, కుమారస్వామి, వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు లక్ష్మీకాంతాచారి, నటరాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, జగదీశ్వర్ , సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ..
ఒక్కరోజు కార్యాశాల



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఐ క్యు ఎ సీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానంపై గురువారం ఒకరోజు కార్యాశాల నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల్లో వివిధ గుణాత్మక విషయాలలో ఇన్పుట్, ప్రాసెస్, అవుట్ కమ్స్ ఇంపాక్ట్, యొక్క పాత్ర అనే అంశంపై ఒకరోజు కార్యాశాల నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం 2020కి అను గుణంగా ఆధునిక, గుణాత్మక, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విధివిధానాలను వక్తలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం. విజయ్ కుమార్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ టీ. విజయలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, సురయ్య జబీన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీపాద గంగాధర్, అమీనా ముంతాజ్ జహన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప అశోక్ రెడ్డి

నవతెలంగాణ - జడ్చర్ల

ఎమ్మెల్యే సహకారంతో కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప అశోక్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ మూడో వార్డు గౌరీ శంకర్ కాలనీలో హనుమాన్ దేవాలయం దగ్గర డ్రైనేజీ లైను పూర్తిగా మట్టితో మూసుకుపోవడం తో కాలనీవాసులకు ఇబ్బందిగా ఉన్నదని తెలుసుకొని స్థానిక మూడో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్యాప అశోక్ రెడ్డి , జేసీబీ రవి కలిసి 100 మీటర్ల డ్రైనేజీ లైను జేసీబీ సహాయంతో మట్టి తొలగించారు. ఈ ధ్యాప అశోక్ రెడ్డి మాట్లాడుతూ మూడవ వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యవచ్చినా తను ముందుంటానని అన్నారు. కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు బలహీనంగ ఉండకూడదనే ఉద్దేశంతో ఆల్బెండజోల్ పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ తెలి పారు. గురువారం పాత పాలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నపిల్లలకు నులి పురుగుల నిర్మూలనకు మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ డాక్టర్ శంకర్, కౌన్సిలర్ ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జడ్చర్ల : జడ్చర్ల కేంద్రంలోనీ బాలుర పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను నులి పురుగుల నుంచి సంరక్షించుకోవాలని తెలిపారు. 1-19 సం.ల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు ,కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అన్ని సదుపాయాలను కల్పించి, రోగులకు ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : ఎంపీపీ

నవతెలంగాణ - మిడ్జిల్

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ సుదర్శన్ , మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకాంత్ తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు వేశారు. మండల కేంద్రంలో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులకు నూలు పురుగులపై అవగాహన కల్పించారు. ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో , 6 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు కళాశాలలో





పాఠశాలలో మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు , ఆర్ బీ ఎస్ డాక్టర్లు సునీలు, దేవయ్య, జంగయ్య, గీత, పారిజాత, జ్యోతి నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ బాధితులకు ఆర్థికసాయం అందించండి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, కులాంతరవాలు చేసుకున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు డిమాండ్ చేశారు. గురువారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేశారు.. ఈ ధర్నా టంకరాముల అధ్యక్షత వహించగా కేవీపీఎస్ జిల్లా కమిటీకి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ 2022 సంవత్సరం నుంచి, హత్యలు, దాడులు, అత్యాచారాలకు గురైన బాధితులకు నేటి వరకు ఆర్థిక సహాయం అందలేదని అన్నారు. చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ కేసు అయిన తర్వాత బాధిత కుటుంబానికి 45 రోజులు ఆర్థిక సాయం అందించాలి, కానీ సంవత్సరాలు గడిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఆర్థిక సహాయం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో దాదాపు 150 కేసులు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వీరందరికీ తక్షణమే ఆర్థిక సాయం అందించాలని అన్నారు . అదేవిధంగా కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహంగా రెండు లక్షల 50 వేల ఇవ్వాలన్నారు. జిల్లాలో కులాంతరవాలు చేసుకుని ఆర్థిక సాయం కోసం 50 మంది పైగా ఎదురు చూస్తున్నారన్నారు. పాలకులు ప్రతినిత్యం దళిత ఉద్ధరణపై మాట్లాడుతారు కానీ ఆచరణలో దళితుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కావడం లేదని, ఎస్సీ ,ఎస్టీ కేసులో బాధితులకు, చేసుకున్న వారికి ఆర్థిక సాయం అందించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు డి వెంకట్ రాములు, కనగల బాలరాజు, జిల్లా నాయకులు, శంకర్, ప్రసాద్, మొగులయ్య, వెంకటేష్, నరసింహ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని

- ఎమ్మెల్యే మెగా రెడ్డికి పాత్రికేయుల వినతి



నవతెలంగాణ - పెబ్బేరు

శిథిలావస్థలో ఉన్న పెబ్బేరు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతిపత్రం అందించినట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ తెలిపారు. గురువారం వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్ ఏఈ రమేష్ నాయుడు ఇచ్చిన ఎస్టిమెంట్ కాపీ, వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సంబంధించిన రూ.12లక్షల మేర నిధులు విడుదలయ్యాయన్నారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్‌ను త్వరలోనే అందజేస్తామని చెప్పినట్లు బాలవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్‌తో పాటు కమిటీ సభ్యులు, పాత్రికేయులు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

వనపర్తి

శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

రేచింతలలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ - ఆత్మకూరు

మండల పరిధిలోని రేచింతల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భర్త రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ బాలకిస్టన్న, పంచాయతీ కార్యదర్శి మన్యం, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, పాఠశాల ఆదర్శ కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులపై కొనసాగుతున్న పరిశీలన..



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పట్టణ, గ్రామాల నుండి ఇదివరకు ధరణి భూమి ఫిర్యాదులపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వాటికి దరఖాస్తు వారీగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్.రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ధరణి భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సూచించడంతో ఉన్నతాధికారుల సూచన మేరకు దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .మండల పరిధిలో దాదాపు 213 దరఖాస్తుల్లో వచ్చినట్లు, వాటిలో వివిధ కేటగిరీల వారీగా టీఎం 33 నందు, 100 దరఖాస్తులు రాగా 55 పరిష్కరించబడి 45 పెండిం గ్‌లో ఉన్నట్లు, మ్యూటిషన్ నందు 12లో 9 పరిష్కరించబడి 3 పెండింగ్‌లో ఉన్నట్లు, సక్ సేషన్ నందు 17లో 7 పరిష్కరించబడి, 10 పెండింగ్‌లో ఉన్నట్లు, అదేవిధంగా నాలా కింద 1 పెండింగ్‌లో ఉన్నదని, డీఎల్‌ఎం కింద 20 దరఖాస్తులు రాగ, 10 పరిష్కరించి, 10 పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకుగాను దరఖాస్తుదారులు ఇదివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు తోపాటు తమ దగ్గర ఉన్న దరఖాస్తు సంబంధించిన ఫిర్యాదుకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఆఫీస్‌లో ఇవ్వాలని, అదేవిధంగా కొన్ని దరఖాస్తులకు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో ఆలస్యం కావడంతో ధరఖాస్తుల పరిశీలన, పరిష్కరించడంలో ఆలస్యం అవుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ త్వరితగతిన ధరణి భూమి తగాదాల దరఖాస్తులు పరిశీలన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

'ఆత్మకూరు నుండి నర్వకు బస్సులు నడపాలి'



నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.రాఘవ మాట్లాడు తూ ఆత్మకూరు మండల కేంద్రం నుండి నర్వ మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.రాఘవ ఆర్టీసీ బస్సు అధికారులను కోరారు. పాఠశాలలు ప్రారంభఅయ్యి వారం రోజులు అయింద న్నారు. వివిధ గ్రామాల నుంచి రాయికోడ్, నర్వ, నాగిరెడ్డిపల్లి చిన్న కడుమూర్ వివిధ గ్రామాల ఉన్నటువంటి ప్రజలు యువత విద్యార్థులు బస్సులు లేకపోవడం వల్ల గ్రామాలకు చేరలేకపోతున్నారు. చాలా మంది ప్రజలు యువత విద్యార్థులు ఆటోలకు వస్తున్న పరిస్థితి ఉంది గత కొన్ని రోజులుగా నుంచి ఇదే పరిస్థితి ఉంది. ఆత్మకూరు నుంచి నర్వకు బస్సలు అకస్మాత్కంగా బస్సులు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నార న్నారు. ప్రజల కి విద్యార్థులకు యువతకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే ఆత్మకూరు టు నర్వ వరకు బస్సు నడపాలని కోరారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకొని ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ మండల నాయకులు భాను నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలను దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పని చేయాలి

- మండల విద్యాధికారి లక్ష్మణ్

నవతెలంగాణ-పానగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నానితమైన విద్యాని అందించి విద్యార్థుల హాజరు శాతం పెంచి ప్రభుత్వ పాఠశాల పైన విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని కలిపించినప్పుడే ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల పైన నమ్మకం కలుగుతుందని పాన్‌గల్ మండల విద్యాధికారి, అభివృద్ధి అధికారి లక్ష్మణ్, కోటీశ్వరులు అన్నారు. పాన్‌గల్ మండలం మధురపల్లి గ్రామ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన మధ్యన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల శాంతాన్ని సంబంధించిన హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మణ్, ఎంపీడీవో కోటీశ్వరులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శాతాన్ని పెంచవచ్చని ఉపాధ్యాయులను సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆ పాటలకు సంబంధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రజలతో ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన మెరుగైన వసతులపై ప్రజలకు వివరించి నెలకు ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాల హాజరు శాతాన్ని పెంచి ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాల దీటుగా పనిచేసే విధంగా ఉపాధ్యాయులు పరిచాలని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని నాణ్యవంతమైన పెంచాలని వారు సూచించారు. ఉపాధ్యాయులు వీధి నిర్వహణలో సరిగా పనిచేయకపోతే చర్యలు తప్పదని వారు ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, మహిళా సంఘం నాయకురాలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల నుండి రైతులకు అరిగోసే

నవతెలంగాణ - మదనాపురం

గత పదేండ్ల నుండి కాలువల ద్వారా రైతుల పంట పొలాలకు నీరు సరిగ్గా రాకపోవడంతో అరిగోస పడ్డట్లుగా ఉండేదని మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామ రైతులు వివరించారు. ఎన్నో ఏండ్లుగా బాధలు పడుతుంటే దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ రైతుల వేదనను చూసి వెంటనే స్పందించడం చాలా ఆనందంగా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో గ్రామాల గుండా ఉన్న కాలువలలో జమ్మును, ముళ్ళ చెట్లను హిటాచితో తొలగించి చెత్తచెదారం లేకుండా శుభ్రపరిచారు. రామన్ పాడ్ ప్రాజెక్ట్ నుండి వచ్చే జలాలు గ్రామ శివారులోని బెండలమ్మ చెరువు, రాంరెడ్డి కుంట, చెంచలమ్మ చెరువుల నుండి అప్పరాల, రామకృష్ణాపురం, శాఖపురం మీదుగా వెళతాయని గుర్తు చేశారు. కాలువల మరమ్మత్తులతో రైతులు తమ పంట పొలాలను చదును చేసుకునేందుకు ఆసక్తి చూపడం హర్షణీయంగా ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు కాలువలపై పర్యవేక్షణ చేస్తూ ఉంటున్నారని గ్రామ నాయకులు, రైతులు సూచించారు. కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, సాయిబాబ, రాజి రెడ్డి, కుర్వ నరసింహులు, కొండన్న, తోకల రవి, మహేందర్, దేవేందర్ ఉన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారి శరత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ కందూరు రాంరెడ్డి కంటి వైద్య బృందంచే ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఐటీ శిబిరంలో పాల్గొనేవారు 50 సంవత్సరాలు పైబడి చూపు మందగించిన వారు కంటి పరీక్షలు పాల్గొనవచ్చునని, ఈ పరీక్షకు వచ్చేవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డ్, ఏదో ఒకటి జిరాక్స్ తీసుకొని రావలెనని, కుటుంబ సభ్యులు ఒక ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని ఆత్మకూర్, అమరచింత, నర్వ, చిన్నచింతకుంట, మదనాపురం మండలాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

'నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి'



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు తూడి మెగారెడ్డితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడడం ఆ చేతులతో నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయన్నారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని, దీంతో పిల్లలకు రక్తహీనత ఏర్పడుతుందని ఆయన తెలిపారు. దీని ద్వారా పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం సరైన ఎదుగుదల ఉండకపోవడం తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయని, ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలన్నారు. ఎవరైనా తినకుండా మిగిలిపోయినట్లయితే వారికి జూన్ 20న ఇంటింటికి తిరిగి మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు ఆయన ఆదేశించారు పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా సహా అనేక రోగాలను దరిచేరనీయకుండా రక్షించుకోవచ్చని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేసి రక్తహీనత నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నేను ఇచ్చిన మాటకు కట్టుబడి పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రధానంగా బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్, జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని పుల్గర్‌చర్ల, వీపనగండ్ల, దగడపల్లి పలు గ్రామాలలోని ప్రభుత్వ ఉన్న పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యార్థిని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ చేశారు. వీపనగండ్లలో బాలిక ఉన్నత పాఠశాలలో డాక్టర్ రాజశేఖర్, దగడపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోవిందు తోపాటు ఆయా గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల కలిగే దుష్పరిమానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ దయమని, సూపర్వైజర్ విజయ్ కుమారి, డీఈవో రాఘవేందర్, ఏఎన్ఎం రామచంద్రమ్మ, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కర్ణ శ్రీసాయి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో జడ్పీహెచ్ఎస్ బాలుర హై స్కూల్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రాలను మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు, వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ కచ్చితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించాలన్నారు. ఈ టాబ్లెట్ వలన కడుపులో నులిపురుగులు ఉంటే అవి నశించిపోతవి, ఆ నులిపురుగులు ఉండడం వలన పిల్లలకు రక్త హీనత, నిరసంగా ఉంటారన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ అల్బెండజోల్ టాబ్లెట్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అది శేషు, హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏఎన్ఎం లావణ్య, హెడ్మాస్టర్ విష్ణువర్ధన్, నాయకులు మేకల ఎల్లయ్య, సాయినాథ్ ఆశకార్యకర్తలుపాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిప్పడంపల్లి వైద్యులు డాక్టర్ శరత్ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రలు వేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు అల్బెండో జోల్ మాత్రలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో రాజు, ఎంఈఓ భాస్కర్ సింగ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది సురేష్ కుమార్, విద్యాసాగర్, వైద్య ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

పానగల్ : కేతపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయుల సహకారంతో మండలక మ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ఆధ్వర్యంలో 1 నుంచి 19 ఏండ్ల లోపు విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేశారు. మాత్రలు వేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి, జీవన నాణ్యత పెరిగి మానసిక ఎదుగుదల అభివృద్ధి చెందుతుం దని, రక్తహీణత తగ్గి పోషణ మెరుగుపడుతుందని మెరుగై న మానసిక అభివృద్ధి, మెరుగైన శారీరక అభివృద్ధి, మెరుగైన అభ్యాసం, చురుకుదనం అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులుశుభ్రంగా కడుక్కోవాలని, చెప్పులు లేకుండ బయట తిరగవద్దని పిల్లలుమట్టిలో ఆడి చేతులు నోట్లో పెట్టుకోవద్దని 1-19 సంవత్సరాల లోపు వారందరుకూడ నులిపురుగుల మాత్ర వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్స్ రామచందర్, శ్రీలక్ష్మి, ఆశ కార్యకర్తలు, కవిత, చినమ్మ, సంధ్య, ప్రమీల పాల్గొన్నారు.

మదనాపురం : నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పని సరిగ్గా వేయించాలని ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం డాక్టర్ భవాని రెడ్డితో కలిసి ఆమె బాలికలకు మాత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భోజనం చేశాక మందులను వేసుకుంటే మంచిదని, తినకముందు వేసుకుంటే కడుపునొప్పి, వాంతులు అవుతాయన్నారు. నులిపురుగుల లక్షణాలు ఉంటే వాంతులు, అలసట, బరువు తగ్గటం, కడుపు నొప్పి, దద్దుర్లు వంటివి ఉంటాయని గుర్తు చేశారు.

వాటి నివారణ కోసం అల్బెండజోల్ ఉపయోగపడతాయని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ రేణుక, మండల హెల్త్ సూప ర్వైజర్ ప్రమీల, విశ్రాంత అధ్యాపకులు రవీందర్ రెడ్డి, ఉపా ధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.











'నీట్ పరీక్షపై సీబీఐ విచారణ చేపట్టాలి'



నవతెలంగాణ - అమరచింత

నీట్-2024 పరీక్షపై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింతలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అమరచింతలోని పాత బస్టాండు ప్రధాన రహదారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేష్, మండల నాయకులు అజయ్, బుచ్చన్నలు నాయకత్వం వహిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలపై 20లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని విమర్శించారు. బీహార్‌లోని పాట్నాలో ఓ పరీక్ష కేంద్రంలో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 16 మంది మొత్తానికి 720 మార్కులు రావడంతో నిజ నిజాలు బయటకు వచ్చాయని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై సిబిఐతో పారదర్శంగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా లక్షల మంది జీవితాలను నాశనం చేసే నీట్ పరీక్ష పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే ఎన్‌టీఏను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న మెడికల్ సీట్ల నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ కావడం డబ్బున్న ధనవంతుల విద్యార్థులకు విద్య అన్న చందంగా ఉందని ఆయన విమర్శించారు. నీట్ పరీక్షల లీకేజీలో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన విమర్శించారు. తక్షణమే సిబిఐతో విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు విష్ణు, తిరుమల శ్రీనివాసులు,రవి ప్రకాష్, కర్ణాకర్, మహమూద్, రాజశేఖర్, సాగర్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లం బోధించాలి'



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల మధ్యమంలో బోధించాలని పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంచాలని, అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మధ్యమం ప్రారంభించి తెలుగు ఆంగ్లం ఒకే పుస్తకంలో ఉండే విధంగా పాఠ్యపుస్తకాలు సైతం పంపిణీ చేసిందని కొన్ని పాఠశాలల్లో ఇంకా తెలుగులోనే బోధించడం వల్ల పేద కుటుంబాలు సైతం వారి పిల్లలు ఆంగ్ల మధ్యమంలో చదువుకోవాలని కాన్వెంట్ స్కూల్‌కు పంపిస్తున్నారని ఆయన అన్నారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ గోపాల్‌పేట మండలంలో పర్యటించి మిషన్ భగీరథ నల్లాల ఇంటింటి సర్వే అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి గోపాల్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వనపర్తి ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోపాల్పేట మండలం ఈదమ్మ గడ్డ ప్రాథమిక పాఠశాలలో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులను నుండి కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే నమోదు ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నమోదు తక్కువగా ఉండటానికి కారణం అడుగగా తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మధ్యమంలో చదివించడానికి కాన్వెంట్ స్కూల్‌కు పంపిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల మధ్యమంలో బోధించాలని సర్క్యులర్ వచ్చినప్పటికీని ఇంకా ఎక్కడ తెలుగు మాధ్యమంలోనే బోధించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఆంగ్ల మధ్యమంలో బోధించేందుకు సిద్ధం కావాలని, అదేవిధంగా విద్యార్థుల నమోదు కనీసం 50 మంది ఉండే విధంగా చూడాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు రప్పించాలని ఆయన అన్నారు. అనంతరం గోపాల్పేట గ్రామంలో బీసీ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అక్కడ కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని తెలియడంతో కలెక్టర్ విస్మయం చెందారు. అన్ని సౌకర్యాలు కల్పించి ఆంగ్ల మధ్యమంలో బోధించిన విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉండటంపై మండల విద్యా అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు పనితీరు మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గోపాల్పేట వనపర్తి వైద్యశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఉపస్థితి వైద్య సిబ్బంది నర్సులు ఇతర సిబ్బందిపై ఆయన ఆరా తీశారు. 24గంటలు ఆస్పత్రి తెరిచి ఉంటుందా వైద్య సేవలు ఎలా ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ప్రసూతి వార్డు వ్యాక్సినేషన్ రూము స్టోర్ రూమ్లను పరిశీలించి మందుల స్టాక్ రిజిస్టర్‌తో పాటు మందులను తనిఖీ చేశారు. నెలలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య ఈడీడీ బర్త్ ప్లాన్ 102 సేవల వినియోగం, ఎక్కువ ఎలాంటి బాధలతో వస్తారు వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు 24గంటలు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఎల్‌పీఓ రఘునాథ్ రెడ్డి, టీఎస్ డబ్ల్యూఐడీసీ ఇంజనీర్ శ్రీనివాస్, గోపాల్‌పేట ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.


'నల్ల కనెక్షన్ల వారంలో పూర్తి కావాలి'



నవతెలంగాణ - వనపర్తి రూరల్

మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల ఇంటింటి సర్వే ఈ వారాంతంలోగ పూర్తి కావాలని సీజనల్ వ్యాధుల నివారణకు కార్యచరణ ప్రణాళిక పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మిషన్ భగీరథ నీళ్ల వస్తున్న తీరు వాటి సమస్యలపై చేపడుతున్న సర్వే ఈ వారంతంలోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులు ఎంపీఓలను ఆయన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటికి సరిపడా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందా లేదా అన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి వేగవంతంగా చేసి వారంతానికి పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆయన ఆదేశించారు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చినటు వంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామం నుండి పంచాయతీ సెక్రటరీ ద్వారా నివేదిక అందజేయాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులోని పూడుకుపోయిన మట్టి చెత్తాచెదారాన్ని ముందుగా తొలగించాలని, అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అందులో భాగంగా అంగన్వాడీ, ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ నీతి నిలువ లేకుండా శుభ్రం చేయించాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ బాటిళు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి ట్యాంకులు కూలర్లలో నీటి నిలువలు ఉంటే వాటిని తొలగించడమే డ్రైడే అని ఆయన తెలిపారు లోతట్టు ప్రాంతాలలో నీటి నేలలు ఉండే చోట గాంభూజియా చేపలు ఆయిల్ బాల్స్ వదలాలని అదేవిధంగా దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని ఆయన సూచించారు. ప్రతి నెలలో ఒకటి 11 21 తేదీలలో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని, అందులో భాగంగా రేపు 21 తేదీన జిల్లాలోని ప్రతి ఓవర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ట్యాంక్ శుభ్రం చేయకముందు ఒక ఫోటో శుభ్రం చేశాక ఒక ఫోటో తీసి పంపించాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోట అవసరమైన మేరకు ట్యాంకులలో ఆలం కలపడం క్లోరినేషన్ చేయడం వంటివి చేపట్టాలని, గ్రామాలలో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రబలితే అందుకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రతి గ్రామపంచాయతీలో హాజర రిజిస్టర్ ఉండాలని అందులో మల్టీ వర్కర్ల సంతకాలు కచ్చితంగా ఉండాలని ఆయన సూచించారు. రేపటి నుండి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీపీఓలు గ్రామాలలో ఆకస్మిక సందర్శనలు చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పి సీఈవో యాదయ్య, డీఎల్‌పీఓ రఘునాథ్ రెడ్డి ఎంపీడీవోలు, డీపీఓలు ఉన్నారు.

'నీట్ పరీక్షను రద్దుచేసి వెంటనే పరీక్ష నిర్వహించాలి'



నవతెలంగాణ - వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్ష ను రద్దుచేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరీక్ష నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేర్పరీక్ష 24 లక్షల మంది భారతీయ విద్యార్థులు పరీక్షలు రాశారని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీహార్ హర్యానా తదితర రాష్ట్రాల్లోనే పేపర్లు లీకయ్యాయని ఒక్కో విద్యార్థి నుండి 30లక్షలు తీసుకొని పరీక్ష పత్రాన్ని అమ్ముకున్నారని ఇంటర్మీడియట్‌లో పాస్ మార్కులు వచ్చిన వారికి గ్రేడ్ వన్ మార్కులు 720 మార్కులు వచ్చాయని ఇది అక్రమమని పత్రికలు పళ్ళ ప్రతిపక్ష పార్టీలు గొంతు చించుకొని అరిసిన విద్యార్థులు విద్యార్థి సంఘాలు గొల్లుమన్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టి నట్లైనా లేదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనీసం దీనిపై నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ పేపర్ లిక్‌పై విచారణ జరిపి తక్షణం దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి ని వెంటనే భర్త రఫ్ చేయాలని, వెంటనే గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు నీటి పరీక్ష రాయించేది అనే అలాగే నేటి పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు, సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, రమేష్, ఉమా, పట్టణ నాయకులు గంధం గుట్టయ్య, ఎల్.బీసన్న, నందిమల్ల రాములు, మద్దిలేటి, పుల్లయ్య, జి.బాలరాజు, విజయ్ కుమార్, డి.బాలరాజు, రాబర్ట్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

నిర్ణీత గడువులోగా ఇవ్వకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు : కలెక్టర్



కందనూలు : వానాకాలం, యాసంగి 2022-23 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైసును(సీఎంఆర్) ఈనెల 26వ తేదీ గడువులోగా అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి సివిల్ సప్లైస్ అధికారులు, రైస్ మిల్లర్లతో ఆయన గత వానాకాలం, యాసంగి(2022-23)కి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 లోగా రైస్ మిల్లర్లు బియ్యం ఆడించి ఎఫ్‌సీఐకి పంపాలని, ధాన్యం నిలువలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2022-23 వానాకాలంకు సంబంధించి 93,268 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌కు గానూ నేటికి 75,853 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించగా ఇంకను 17,415 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే 2023-24 వానాకాలంకు సంబంధించి 49,048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ గానూ నేటికి 7,192 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించగా ఇంకను 41,856 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించాల్సి ఉన్నదన్నారు. మిల్లర్లతో రేపు మళ్లీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామికుమార్, బియ్యం సేల్ సప్లై మేనేజర్ బాలరాజు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

జీరో బిల్లు కాని వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-వంగూరు

విద్యుత్ జీరో బిల్లు కాని వారు సగాకి సగం మంది ఉన్నారని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవడంతో ఇప్పటివరకు సగం మందికి మాత్రమే జీరో బిల్లు వర్తించిందని, వర్తించని వారు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు, కరెంటు బిల్లు జిరాక్స్‌తో పాటు ప్రజా పాలనలో రాసిన ఫోన్ నెంబర్ మాత్రమే ఇప్పుడు ఎంపీడీవో కార్యాలయానికి తప్పకుండా ఫోను తీసుకొని రాగలరని, ఎందుకంటే ఓటీపీ వస్తుంది. కావున జీరో బిల్లు కాని వారు త్వరగా జిరాక్స్ ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వగలరని తెలిపారు.

అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తాం

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేవని జడ్పీటీసీ కెవిఎస్.రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి నా నిధుల నుండి పాఠశాలలో మౌలిక వసతుల కార్యక్రమంలో భాగంగా మూత్రశాల నిర్మించడానికి పంచాయతీరాజ్ ఏఈతో కలిసి మూత్రశాల ఏర్పాటుకు అయ్యే ఖర్చు ఎంతనో నేను ఇస్తానని ఆయన సానుకూలంగా చెప్పారు. గురువారం ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలో నూత న బాత్ రూములకు భూమిపూజ నిర్వహించారు. మూడు నెలల్లోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. పాఠశాల యాజమాన్యం జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినిలకు నులిపురుగుల నివారణ గురించి వివరిం చారు. పాఠశాలలో విద్యార్థినులు పెరగడంతో గదులు సరిపోక బాత్ రూములు సరిగా లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల యాజమాన్యం చెప్పడంతో బాత్ రూములని సరిచేయిస్తామని, అలాగే నూతనంగా గదుల నిర్మిస్తామని పాఠశాల యాజమాన్యానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండ లాధ్యక్షుడు పండిత్ రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీటీసీ రమేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు యాదగిరి రావ్, ఎంపీడీఓ విజయ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-కందనూలు



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్‌కి వికలాంగుల వివిధ సమస్యల పరిష్కారం కొరకు కలిశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవం చ దేవేందర్ చారి, జిల్లా సలహాదారులు మహమ్మద్ చాంద్ పాషా, జిల్లా టౌన్ ఉపాధ్యక్షులు బాలు, మండల గౌరవ అధ్యక్షులు విజయ్, అచ్చంపేట టౌన్ అధ్య క్షులు గణేష్ కుమార్, అచ్చంపేట మండల అధ్యక్షులు మల్లేష్, బల్మూరు మండల ఉపాధ్యక్షులు సాయిరాం, వికలాంగుల సంఘం నాయకులు సురేందర్ రెడ్డి, వికలాంగులు పాల్గొన్నారు.

రక్తదానం శిబిరం

నవతెలంగాణ-కందనూలు

యూనియన్ డేని పురస్కరించుకొని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్‌కర్నూలు మెయిన్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర ప్రమాద సంఘటనలో రక్తం చాలా అవసరమని, ప్రతి సంవత్సరం నిర్వహించే సేవ కార్యక్రమంలో భాగంగా ఈసారి రక్తదాన శిబిరం నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక ఎస్‌బీఐ సిబ్బంది 41 యూనిట్ల రక్తదానం చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూలు, ఐతోల్, తెలకపల్లి, బిజినపల్లి, ఉయ్యాలవాడ, మంగనూర్ శాఖల లోకల్ సెక్రెటరీస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-కందనూలు

పెంచిన ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు గౌడ్, బలుమల ప్రేమ్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ జిల్లా ఆఫీస్ లక్ష్మాచారి భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ కమిటీ ఫీజులు ఎక్కడ అమలు అవుతుంది. ఏడాదికి 30శాతం, 35శాతం ఫీజులు పెంచుకుంటా కాలం గడుపుతున్న పాఠశాలలు అదేవిధంగా చదువు పేరు మీద పుస్తకాలు, యూనిఫాం, టై బెల్ట్ అమ్ముతున్న పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రుల రక్తాలు పిండుకుంటూ పైసలు వసూలు చేస్తున్న పాఠశాలలపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలకి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోరేటి నరేష్, జిల్లా నాయకులు జహంగీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ - వంగూరు



మండలంలోని కోనేటిపూర్ గ్రామ వాసి మొండే అంజయ్యకు గణిత శాస్త్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆల్ఫా ఇంటర్నేషనల్ పబ్లికేషన్ వారు అవార్డు అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మెండే అంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఆల్ఫా ఇంటర్నేషనల్ పబ్లికేషన్ వారు గణిత శాస్త్రంలో చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతి ఏటా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అంద జేస్తారు. అందులో భాగంగా మెండే అంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. అతనికి అవార్డు రావడం పట్ల కళాశాల సిబ్బంది, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ- కల్వకుర్తి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బాదావత్ సంతోష్ కుమార్‌ను జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కలెక్టర్ చాంబర్‌లో ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులతో కలెక్టర్ మాట్లా డారు. 2023-24 సంబంధించిన బియ్యం సరఫరాను వేగవంతం చేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్స్ అందరూ వెంటనే ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా చేయాలని జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు సూచించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లాకు నాయకులు పాల్గొన్నారు.

గంజాయి తీసుకున్న వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో గ్రామ శివారులోని స్మశాన వాటికలో బోనాసి తరుణ్, బోనాసి నాగరాజు వీరిద్దరూ కలిసి గంజాయి ప్యాకెట్స్ కలిగి ఉన్నారని సమాచారం మేరకు బిజినేపల్లి ఎస్సై నాగశేఖర్ రెడ్డి, సిబ్బందిని గుడ్లనర్వ గ్రామ శివారులోని స్మశాన వాటిక వద్దకు వెళ్లి చూడగా అక్కడ పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు వద్ద 3.36గ్రాములు గంజాయి 2 చిన్న ప్యాకెట్లు, ఒక తంసప్ బాటిల్ కలిగి ఉన్నారు. వీరిద్దరిపై బిజినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వీరిపై విచారణ కొనసాగుతుందని, అదేవిధంగా వీరికి ఎవరు సప్లై చేస్తున్నారనే సమాచారంపై విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్

నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ విజ్ఞప్తి చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని ఏఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏరియా ఆస్పత్రిగా ఉన్నప్పుడు ఎంతమంది శానిటేషన్ సిబ్బంది ఉన్నదో జిల్లా జనరల్ ఆస్పత్రి అయిన తర్వాత కూడా అదే సిబ్బందితో శానిటేషన్ వర్క్ చేయిస్తున్నారన్నారు. దీంతో పూర్తి అపరిశుభ్రతతో ఆస్పత్రి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్లు, మరుగుదొడ్లు రోగులు కూర్చోవడానికి కనీసం నీడ లేనటువంటి పరిస్థితి ఆస్పత్రిలో నెలకొన్నదన్నారు. ప్రజలు ఆస్పత్రికి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని, ఆస్పత్రికి వస్తే మరో రోగం బారిన పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఆస్పత్రి పర్యవేక్షణ అధికారి కూడా సక్రమంగా పట్టించుకోవడంలేదన్నారు. ఆదివారం కూడా జనరల్ ఓపి చూడాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు కూడా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నేతలు అనుమగండ్ల సత్యనారాయణ, కొత్ర నవీన్, కొన్నాగుల శివరాం, రాహుల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్

- కలెక్టర్ ఆకస్మికంగా పర్యటన

నవతెలంగాణ-బిజినాపల్లి



మిషన్ భగీరథ సర్వే పూర్తి చేసి, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని వట్టెం, రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ తాగునీటి ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వట్టెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు గ్రామాల్లో సుమారు 80శాతం మిషన్ భగీరథ సర్వే పూర్తయిందని, శనివారం వరకు 100శాతం సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని పలువురి లబ్ధిదారుల ఇండ్లను సందర్శించిన కలెక్టర్ వారితో మాట్లాడారు. మిషన్ భగీరథ నల్లాల ద్వారా తాగునీరు వస్తుందా? ప్రతిరోజు ఎన్నిసార్లు వస్తుంది, ఎంత సమయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు వృధా చేయొద్దని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వర్షాకాలం సీజన్ ఆరంభమైందున ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ మంచిగా చేయించాలన్నారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు గురించి ఆరా తీశారు. అనంతరం వట్టెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆదర్శంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫార్మ్, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట డీపీఓ కృష్ణ, డీఈఓ గోవిందరాజులు, ఇన్‌ఛార్జ్ సీఈఓ గోపాల్ నాయక్, మండల తహసీల్దార్ జె.శ్రీరాములు ఎంపీడీవో జీ.కథలప్ప, అధికారులు, తదితరులు ఉన్నారు.

నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- విజయవంతమైన నులిపురుగుల దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు పిల్లలు ఆరుబయట ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయటం వలన అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయన్నారు. జిల్లాలో 1 నుంచి 19ఏండ్ల పిల్లలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా సిబ్బందిచే వేయడం జరుగుతుందన్నారు. మాత్రలు ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. నులిపురుగుల నిర్మూలన కోసం ఉపాధ్యాయులు, అంగన్వాడీలు తమ వంతు కృషి చేయాలన్నారు. నులిపురుగులు నివారణ కోసం ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలగవని, ఒకవేళ ఏదైన సమస్య ఏర్పడితే దగ్గర్లోని వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తెలపాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్ లాల్, డీఈఓ గోవిందరాజులు, జిల్లా ఇమినైజేషన్ అధికారి రవి నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకట దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లి : జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాలెం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేసి వైద్యాధికారి డాక్టర్ మాధురి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లెక్చరర్స్ ఎం పి హెచ్ ఓ బాదం రాజేశ్వర్ సూపర్వైజర్ సుజాత ఏఎన్ఎం గజవర్ధనమ్మ మల్లిక హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఆశా వర్కర్ వరలక్ష్మి పాల్గొన్నారు

ఉప్పునుంతల : మండలంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌లను వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది దేవి, శ్రీనివాసులు, వీణ పాల్గొన్నారు.

బల్మూరు : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్, డాక్టర్ భూపాల్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుష్మ, డాక్టర్ ప్రశాంత్, కమ్యూనిటీ హెల్త్ అధికారి అశోక్ ప్రసాద్, ఏపీఎంఓ మధుమోహన్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నిరంజన్, టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణ పరిధిలో గల యూపీఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరుణ మహేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు ఉన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ఆల్బెండాజోల్ మాత్రలను ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చిన్నారులకు, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భైరోజు సుమలత శేషు, సిహెచ్ఓ సంపూర్ణమ్మ, ఏఎన్ఎం సుమిత్ర, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, అర్జున్ గౌడ్, నరసింహ, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, శ్రీధర్, రామకృష్ణ, సీఆర్‌పీ రాజేందర్ గౌడ్, ఆశ వర్కర్లు శివలీల పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలోని గురువారం 1 నుంచి 19ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలను జడ్పీటీసీ, మండల వైద్యాధికారి విజయకుమార్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ జి.వి.శ్రీనివాసులు, ఎంపీటీసీ శశికళ శివశంకర్, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అకుల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ బాలాజీ సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ డి.చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతపల్లి చెంచు భ్రమరంభ కాలనీలో నివాసం ఉంటున్న కాట్రాజు ఈశ్వరమ్మపై అత్యాచారానికి పాల్పడి, మానసికంగా హింసించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ బృందం, నాయకులు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గీత మాట్లాడుతూ మారుమూల చెంచుపెంటలలో నివాసముంటున్న చెంచు మహిళల పట్ల కొందరు దుర్మార్గంగా ఆమెపై అఘాయిత్యం చేసి ఆమెను శారీరకంగా హింసించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కులానికి చెందిన బండి వెంకటేష్, బండి శివ చెంచు మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడ్డారని అభం శుభం తెలియని మహిళను భయపెట్టి అఘాయిత్యం చేయడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం తీసుకువచ్చే చట్టాలు అమలు జరిగే విధంగా హంతకులకు శిక్ష పడే విధంగా ఉంటే సమాజంలో మహిళలకు ప్రభుత్వాలు భరోసా కల్పించే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, నాయకులు పొదిల రామయ్య, బాల్ రెడ్డి పాల్గొన్నారు.



అచ్చంపేట : కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతపల్లి గ్రామంలో కాట్రాజు ఈశ్వరమ్మ అనే ఆదివాసి చెంచు మహిళను ఇంట్లో నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన వెంకటేష్‌ను అతని కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు శ్రీరాం, భాష, వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : కాట్రాజు ఈశ్వరమ్మ అనే ఆదివాసి చెంచు మహిళను భూమి కౌలుకు తీసుకొని ఆ మహిళనే ఇంట్లో నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన బండి వెంకటేష్, బండి శివ కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి తహసిల్దార్ హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు తిమ్మస్వామి, పొట్టేటి రాజు, గొందిరాజు పాల్గొన్నారు.

నీట్ లీకేజీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్

నవతెలంగాణ-కందనూలు

నీట్ లీకేజీకి పాల్పడిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతున్నాయనే విషయంపై మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించే విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, జిల్లా నాయకులు పొదిల రామయ్య, సత్యనారాయణ, మహేష్, శివశంకర్, నరసింహ, కృష్ణయ్య, వెంకటయ్య, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బహుజ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు కే.రామ కృష్ణ, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, బీఎస్ఎఫ్ఐ నాయకులు దాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు కందికొండ గీత, పొలిటికల్ జేఏసీ చైర్మన్, వంగూరు జయశంకర్, మాదిగ దండోరా నాయకులు కల్మూరి రాములు, ముస్లిం హక్కుల సాధన సమితి నాయ కుడు నిజాం, పొలిటికల్ జేఏసీ నాయకుడు దన్నోజు అరవింద చారి, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్, కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సునీంద్ర, సీపీఐ(ఎం) అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : నీట్ పేపర్ లీకేజీ పైన సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్‌స్థాయి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు నిర్వహించారు. భారతదేశ చరిత్ర కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై పర్వతాలు బోధించారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది నీటి పరీక్ష రాస్తే మొదటి ర్యాంకు 67 మందికి రావడానికి పేపర్ లీకేజీ చేసిన బీజేపీ రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించ మోడీ వెంటనే దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షల నిర్వహణ ఆయా రాష్ట్రాల బాధ్యత ఇవ్వాలన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈసారి మొదటి ర్యాంకు 67 మందికి రావడం అంటే ఆ వ్యవస్థ పట్ల బీజేపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న నిర్లక్ష్య ధోరణి సరైనది కాదన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు జడ్జిలచే విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిచో దేశవ్యాప్తంగానే అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్, అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్, బల్మూరు మండల కార్యదర్శి శంకర్ నాయక్, ఉప్పునూతల మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు సైదులు, లాల్యమ్మ, భారిమం, రాజు, శివకుమార్, కృష్ణయ్య, లక్ష్మయ్య దాసు, శివలీల, రజిత, సైదమ్మ పాల్గొన్నారు.



సొంత ఖర్చులతో సమస్యలు పరిష్కరిస్తా : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రస్తుత సమాజంలో విద్య అనేది చాలా ప్రాముఖ్యతతో కూడినదని విద్యా సమస్యలను తీర్చడంలో తన వంతు కృషిని అందిస్తానని, సమస్యల కోసం తన సొంత ఖర్చుతో పనులను చేయిస్తానని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల గురుకుల కళాశాల హాస్టల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని గదులను పరిశీలించారు. భోజన వసతులను గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఎస్ఓ లత పాఠశాలలో ఉన్న ఎలక్ట్రికల్ ప్రాబ్లమ్స్‌ని, కొన్ని కిటికీలకు తలుపులు లేవు. అలాగే వాటర్ పైపుల లీకేజిలను ఎంపీపీ దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే స్పందించి ఏఈతో మాట్లాడి వీలైనంత వరకు త్వరితగతిన కళాశాల హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి చేస్తే స్వంత ఖర్చులతో కూడ కొంత మేరకు సమస్యలను తీరుస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, గంట్రావ్‌పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, తీర్థంపల్లి సర్పంచ్ సాలయ్య, కొత్త యాపట్ల ఉప సర్పంచ్ మల్లయ్య, మధు, డాక్టర్ గాదారి చంద్రశేఖర్, ముచ్చపోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్‌కు సేవాలాల్ సేన నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. 10శాతం రిజర్వేషన్ జీవో నెం.33ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించి జీవో నెం.3 ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగించాలనీ, రాష్ట్రంలో జోరుగా సాగుతున్న నకిలీ విత్తనాలను అరికట్టి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలనీ, ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనీ, నూతన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనీ, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలను గౌరవించి మంత్రి పదవిని ఇవ్వాలని, అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల దందాలను అరికట్టాలనీ, విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎస్సీ, ఎస్టీలను 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలనీ, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అదజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రసిడెంట్ జైరాం నాయక్, ప్రధాన కార్యదర్శి విమల్ నాయక్, యువ సేన శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించి, ఆరోగ్యతోపాటు చక్కటి చదువులు నేర్పాలని జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తన స్వగ్రామమైన మారేడుమాన్ దిన్నే గ్రామంలో పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలను నోటు బుక్కులను ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులకు శ్రేష్ఠమైన భోజనాన్ని అందించి అనారోగ్యాల పాలు కాకుండా చూడాలని, అదేవిధంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు సరైన వేళలు పాటించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన చేసి వారు ఉన్నత చదువులు చదివ భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

నూతన కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను నారాయణపేట జెడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్ దంపతులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు

ఊట్కూర్ :



మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జెడ్పీ హెచ్ఎస్ విద్యా ర్థులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నోటు పుస్తకాలు అందించి నందుకు పాఠశాల విద్యార్థులు ధన్యవాదాలు తెలియ జేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట / కోస్గి

జిల్లాలో ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిపల్లి మూడో వార్డులో ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలకు యూనిఫార్మ్ అందజేయాలని అన్నారు. ఇవ్వని పక్షంలో వెంటనే విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లలతో ఏం భోజనం చేశారని,భోజనం నాణ్యతగా ఉందా అని ప్రశ్నించారు. విద్యార్థులతో తరగతి పుస్తకాలను కలెక్టర్ చదివించారు. పాఠశాలలో టాయిలెట్స్ పనులు, త్వరగా పూర్తి చేయాలని, నీటి సరఫరా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 386 మంది విద్యార్థులు ఉన్నారని హెడ్మాస్టర్ తెలిపారు. అనంతరం టాయిలెట్స్ కాంపౌండ్ వాల్ పనులు తనిఖీ చేసి మిషన్ భగీరథ నీటిని పాఠశాలకు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలకు ఫర్నిచర్ వచ్చిందా,మెటీరియల్ డంప్ చేశారా అని సెక్టోరియల్ అధికారిని ఆరా తీశారు. జిల్లాలో 54 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అలాగే బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాలలో ఉర్దూ మీడియం తెలుగు మీడియం నడుస్తుంది అని హెడ్మాస్టర్ తెలిపారు. అనంతరం పట్టణ ప్రగతిలో పనులు చేస్తున్నందున 15 రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర వ్యవసాయ .. ప్రణాళిక ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్



నవ తెలంగాణ - నారాయణ పేట

రాష్ట్రమునకు సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ఉండాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేసారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలు లో గురువారం తెలంగాణ రైతు సంఘం అద్వర్యంలో మారుతున్న వాతావరణం వ్యవసాయ.ప్రణాళిక పై జరిగిన జిల్లా సెమినార్ లో ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. పండించిన పంటకు గిట్టు ధర చట్టం తేవాలని, పంటకు ముందే మద్దతు ధర, బోనస్ నిర్ణయించాలని, పంట రేటు రైతుకు మిగిలి ఉండేవిధంగా నిర్ణయించాలని అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పెట్టుబడిలో 50 శాతం ధర కలిపి నిర్ణయించాలని ఉన్నారు. కేరళ మాదిరిగా క్వింటాలు కు బోనస్ 800 రూపాయలు ఇవ్వాలన్నారు. 60 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని పేర్కొన్నారు.16 రకాల పంటకు పంట భీమా లేదన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పంటకు కాంప్లెక్స్ ఎరువులు వాడొద్దని వాడితే నేలలో భాస్వరం పెరిగి మొక్కకు జింకు పోషక లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుందన్నారు. యూరియ, పొటాషియం మాత్రమే వాడాలన్నారు. మొక్క ఎదిగే సమయంలో పూత పూసే పద్దతి బాటు పెట్టె పద్దతి పాటించాలన్నారు. లైసెన్స్ ఉన్నా షాప్లలో మాత్రమె విత్తనాలు ఎరు వులు కొనుగోలు చేయాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, పశు సంవర్ధక శాక అధికారి శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడారు.ఈ సాధనకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీడీ లు వాపస్ ఇవ్వాలి : కిల్లె గోపాల్

నవతెలంగాణ - నారాయణపేట



గత ప్రభుత్వం చేపట్టిన గొర్ల పంపిణీ క్రింద గొర్ల కాపరులు ఒక్కొక్కరూ చెల్లించిన రు. 43,750 డీ డీ లను వెంటనే లబ్దిదారులకు ఇవ్వాలని గోర్ల మేకల పెంపకందారుల సంఘం ఆద్వర్యంలో పశుసంవర్ధక శాఖ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ గొర్ల కాపరులు నానా ఇబ్బందులు పడి గొర్లకోసం అప్పులు తెచ్చి ప్రభుత్వానికి చెల్లించారని, గత ప్రభుత్వం గొర్ల కాపరులను మోసం చేసిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపరులకు డబ్బు చెల్లించి ఆదుకోవాలన్నారు. వర్షాకాల సీజన్ లో గోర్లు, మేకలు రోగాలబారిన పడి చనిపోతున్నాయి, ప్రభుత్వం వైద్యపరంగా చికత్సఅందించి కాపాడాలి, మృతిచెందిన గోర్లకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్లకాపరులకు ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ పథకం అమలుచేయాలని అన్నారు. గొర్ల కాపరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రం జిల్లా అధికారి శ్రీనివాస్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, గొర్ల కాపరుల సంఘం జిల్లా నాయకులు కనకప్ప, అంజప్ప, గోవిందు, వెంకటప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం - సజనాపూర్ గ్రామాలకు .. బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - నారాయణపేట



20 జూన్ 2024 నారాయణ పేట డిపో నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కొత్త డీలక్స్ బస్సు, నారాయణపేట నుండి దామరగిద్ద మండలం సజనాపూర్ గ్రామానికి కొత్త పల్లె వెలుగు బస్సులను పేట శాసనసభ్యురాలు చిట్టెం పర్ణికరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ మహబూబ్ నగర్ కే. శ్రీదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీ సుధా, అలివేలమ్మ అసిస్టెంట్ మేనేజర్ చంద్ర నాయక్ ఎం ఎఫ్, డిపో అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నారాయణపేట నుంచి శ్రీశైలం కు మధ్యాహ్నము 1:50 కు బయలుదేరుతుందని శ్రీశైలం కు రాత్రి 8:30 గంటలకు చేరునని డీ ఎం తెలిపారు. మరుసటి రోజు శ్రీశైలం నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరి నారాయణపేటకు 11:30 చేరుతుందని పేర్కొన్నారు. నారాయణపేట నుంచి సజనాపూర్ గ్రామానికి ఉదయం 7:20 గంటలకు బయలుదేరి తిరిగి సజనాపురం నుంచి ఉదయం 8:20 కు బయలుదేరునని అన్నారు. సాయంత్రం నారాయణపేట నుంచి సజానాపురం గ్రామానికి 4:45 గంటలకు బయలుదేరి తిరిగి సజనాపురం నుంచి 5: 15 గంటలకు బయలుదేరి నారాయణపేటకు బస్సు చేరుకుంటుందని సూచించారు.

పోలీసు వాహన డ్రైవర్లకు శిక్షణ

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్

నవ తెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గురువారం ట్రైనింగ్ సెంటర్ లో ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని, వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా లోని మోటార్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట



ఏ: - జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ స్కూల్లో గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ విద్యార్థులకు షీ టీమ్ విధులపై , చదువుపై శ్రద్ధ, భవిష్యత్తులో ఉన్నత చదువులు, క్రీడలు తదితర అంశాలపైన అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై శ్రద్ధ చేయలేరని భవిష్యత్తులో నష్టపోయే అవకాశం ఉందని, అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవు అని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఈవ్ టీజింగ్ గాని ర్యాగింగ్ గాని అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరీత్య నేరమని ఇట్టి విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షి టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు , షీ టీం పోలీసులు బాలరాజ్, సమిన తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం : పల్లె దవఖానా వైద్యులు



నవతెలంగాణ - కోస్గి

పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని పల్లెదవఖాన వైద్యులు నరసింహారెడ్డి అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని ముశ్రీఫా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత -ఆరోగ్యం.. అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత లోపించడం, కలుషిత ఆహార పదార్థాలు తీసుకోవడం, అపరిశుభ్రత పరిసరాల వల్ల అనేక వ్యాధులు సంక్రమిస్థాయని గుర్తు చేశారు. అనంతరం ఆరోగ్యా సూత్రాలలో భాగంగా చేతుల పరిశుభ్రతపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లల్లో నులిపురుగులు పరాన్న జీవిగా ఉండి వారి శారీరక మానసిక ఎదుగుదల అడ్డుకుంటాయని ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం కాపాడడం కోసం ఉచితంగా నులి పురుగు నివారణ మాత్రలు అందించడం ఎంతో గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య అన్నారు. 6 నుండి 10 వ తరగతి వరకు గల 255 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా నులిపురుగు నివారణ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎకో ఎర్త్ క్లబ్ సమన్వయకర్త వార్ల మల్లేశం, ఆరోగ్య శాఖ సిబ్బంది శ్రీదేవి, లక్ష్మి చంద్రకళతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కులము పేరుతో దూషించిన వ్యక్తికి .. రెండేళ్ల జైలు శిక్ష, రూ.15వేల జరిమాన

నవతెలంగాణ - నారాయణపేట



20 జూన్ 24న వి.శారదా దేవి స్పెషల్ సెషన్స్ జడ్జి ఫర్ ఎస్సీ ఎస్టీ మహబూబ్ నగర్ నేరస్తుడు అయినా జగన్నాథ రెడ్డి తండ్రి పేరు రాంరెడ్డి వయసు 34 సం. వృత్తి ప్రయివేటు ఉద్యోగి, దామరగిద్ద మండలం అన్న సాగర్ గ్రామానికి చెందిన అతనిపై నేర నిరూపణ అయినందున రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.15 వేల జరిమానా విధిస్తూ గురువారం జడ్జీ తీర్పు ఇచ్చారు.

కేసు వివరాలు ..

దామరగిద్ద మండలం అన్న సాగర్ గ్రామానికి చెందిన మల్లేష్ (మాదిగ) ఫిర్యాదుదారుడు 24 -12 - 2016 నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా 9-12-2016 నాడు గ్రామంలో గౌడ్స్, రెడ్డిల పంచాయతీలో గ్రామస్తులందరూ అక్కడ ఉండగా రామిరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు దారుని వద్ద మాట్లాడుతుండగా రామిరెడ్డి కుమారుడైన జగన్నాథరెడ్డి ఫిర్యాదు దారుని వైపు కోపంతో చూస్తూ దురుసుగా వచ్చి తనను ఉద్దేశపూర్వకంగా కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడి అతని దగ్గర ఎందుకు మాట్లాడుతున్నావు అని లాగుకొని పోయినారు. 20 డిసెంబర్ 2016న పెద్దల సమక్షంలో కూర్చుని మాట్లాడగా తనకు ఎలాంటి న్యాయం జరగనందున దామరగిద్ద పీఎస్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా అప్పటి దామరగిద్ద ఎస్ఐ నరేష్ ఎఫ్ఐఆర్ జారీ చేయగా అప్పటి డీఎస్పీ శ్రీనివాసరెడ్డి కేసు సాక్షులను విచారించగా అప్పటి డీఎస్పీ జీ. శ్రీధర్ చార్జిషీట్ ఫైల్ చేయగా శ్రీ రాంబక్ష అడిషనల్ పిపి ఎస్సీ ఎస్టీ కోర్ట్ మహబూబ్ నగర్ 8 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. బెక్కం జనార్ధన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రిన్సిపల్ సేషన్ కోర్టు మహబూబ్ నగర్ నేరస్తులకు వ్యతిరేకంగా కోర్టులో వాదనలు వినిపించారు. ప్రస్తుత నారాయణపేట సీఐ శివశంకర్ ఆదేశానుసారం దామరగిద్ద ఎస్ఐ వసంత సాక్షులను పీపీ ముందు ప్రవేశపెట్టారు. బాలకృష్ణ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ మరియు సిడిఓస్ విజయ్ కుమార్, నరసింహులు ఎస్సీ ఎస్టీ మహబూబ్ నగర్ లో నారాయణపేట డిస్టిక్ నుండి సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరిచారు. గురువారం ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్స్ జడ్జ్ వీ. శారదా దేవి తీర్పు వెలువరించి నేరస్తులకు శిక్ష ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పీపీలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

గంజాయి రహిత జిల్లాగా మార్చాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ నార్కోటిక్స్ కంట్రోల్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగుపై నిఘా ఉండాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలు సమాచారం తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాను గంజాయి మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ రెడ్డి, డీఎస్పి నల్లపు లింగయ్య, ఆర్డీవో మేనకా గాంధీ, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, నారాయణపేట ఎక్సైజ్ శాఖ సిఐ అశోక్ కుమార్, కోస్గి సీఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



మక్తల్ : యూనియన్ డే ఆఫ్ సెలబ్రేషన్‌లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో గురువారం మక్తల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ వాడ మక్తల్ యందు యూనియన్ వ్యవస్థాపకులు వై తారక్ నాథ్ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాప్ యూనియన్ నాయకులు వై భ్రమరాంబ, సునీల్ , విశ్వేష్ , బీ.నర్సిములు, శ్రీనివాస్, వాకిటి రవికుమార్ , నవీన్ కుమార్, శ్రీబిందు, రవళి, వీ. మధుసూదన్(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గంజ్ రోడ్ , ఏడీబీ, జక్లేర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. గోపాల్ ఉపాధ్యాయులు, శ్రీనివాస్ రావు , రవీందర్, వనజ, వార్డ్ యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవ తెలంగాణ - ఊట్కూర్

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల , బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను డాక్టర్ భవాని పంపిణీ చేశారు. అలాగే ఆల్బెండజోల్ మాత్రలు అన్ని ప్రభుత్వ , ప్రయివేటు పాఠ శాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉట్కూర్ పరిధిలో ఒకటి నుంచి 19 సంవత్స రాల్లోపు పిల్లలు 5281 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీమాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్‌కుమార్, పర్యవేక్షకులు నరసింహులు, మణిమాల ,ఆరోగ్య కార్యకర్తలు కవిత తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం"జాతీయ నులి పురుగుల నివారణ" మాత్రల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం పద్మవతి మాట్లాడుతూ "విద్యార్థులకు వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చు వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నులిపురుగుల వ్యాప్తి,వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందరికీ "ఆల్బెండజోల్ మాత్రలు" వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,విధుర్ కుమార్, రామ్ కిరణ్, మారుతి, మహేశ్వరి, లతో పాటు, అంగన్ వాడి టీచర్స్ బస్లింగమ్మ, సువర్ణ లు, ఆశావర్కర్లు వెంకటమ్మ,పార్వతమ్మ లు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఊట్కూర్

వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని..
ఎంపీడీఓకు వినతి



గట్టు : మండలంలోని బల్గెర గ్రామంలోని ఎస్సీ కాలనీకి వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరుతూ యువ నాయకుడు బండారి సునంద్, నాయ కుడు టీ. విజయకుమార్‌లు గురువారం ఎంపీడీఓకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ లేక రోడ్లపైనే మురుగు పారుతోందని, దీంతో దోమలు , ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు కారణంగా ప్రజలు పలు రోగాల బారిన పడే అవకా శాలు లేకపోలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి వాటర్ ట్యాంక్, డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయాలని గట్టు ఎంపీడీఓ చెన్నైకి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఎంపీ మల్లురవికి ఘన సన్మానం

నవతెలంగాణ - ధరూర్



నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలుపొంది మొట్టమొదటి సారిగా గద్వాల నియోజకవర్గానికి విచ్చే స్తున్న డాక్టర్ మల్లురవిని ఎర్రవల్లి చౌరస్తా వద్ద గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్ల రాజశే ఖర్‌రెడ్డిలు శాలువాతో సన్మాని ంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించి..
విద్యార్థులకు న్యాయం చేయాలి

- పేపర్ లీకేజీపై ఎన్‌టీఏ, ఉన్నతాధికారుల పాత్రపై సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పరీక్షలు నిర్వహించే బాధ్యతల నుంచి ఎన్‌టీఏను తప్పించాలి
- ప్రతి రాష్ట్రం తమకు తామే పరీక్షను నిర్వహించుకునే అవకాశమివ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంక టస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ 2024 నీట్ (అండర్ గ్రాడ్యుయేషన్) పరీక్షను మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించారని, ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయని, పేపర్ లీక్ అయిందని అక్షయ అనే విద్యార్థిని సుప్రీంకోర్టును ఆశ్రయించిందని పేర్కొన్నారు. ఈ పిటిషన్ తో దేశంలో నీట్ పరీక్ష పై అనుమానాలు బలపడ్డాయని, దాంతోపాటుఎన్‌టీఏ అవలం బించిన విధానాల కారణంగా కూడా ఈ పరీక్ష పై అనుమానాలు వ్యక్తమవు తున్నాయని అన్నారు. మొదట ఈ పరీక్ష నిర్వహించే ముందు ఏ సిలబస్ ఉం టుంది.. పరీక్ష తేదీ, గైడ్ లైన్స్, ఎక్కడైనా ప్రకృతి వైఫల్యాలు ప్రత్యేక పరిస్థితులు ఉంటే అక్కడ విద్యార్థులకు ఎలా పరీక్షలు నిర్వహిస్తారనే అంశాలతో ముందే ఎన్‌టీఏ విధానాన్ని నిర్ణయిస్తుందని, కానీ ఈ సంవత్సరం నీట్ సిలబస్ కేవలం ఐదు నెలల ముందు నిర్ణయించారన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి కొన్ని మార్పులు చేశారన్నారు. ఆ మార్పులతో రాష్ట్రాలలో ఏ రకంగా పరీక్ష నిర్వహించాలని కూడా ఎన్టీఆర్ విద్యార్థులకు తెలపలేదని, 5 న నీట్ పరీక్ష జరి గితే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో పేపర్ మే 4 న నే లీక్ అయిందని వార్తలు వచ్చాయని, ఈ నేపథ్యంలో 30 మంది విద్యార్థుల నుంచి రూ. 50 లక్షలు వసూలు చేసి పేపర్ లీక్ చేశారన్నారు. బీహార్ పోలీసులు 13 మందిని అరెస్టు చేసి విచారణ చేస్తున్నారన్నారు. ఇదొక్కటి అయితే పరీక్ష పూర్తయిన తర్వాత పది రోజుల వ్యవధిలోనే ఈ పేపర్ ఇవ్వాలి కానీ నెల రోజుల తర్వాత కీ పేపర్ ఇచ్చారని, కీ పేపర్ జూన్ 2న విడుదల చేసిన వెంటనే విద్యార్థులు అభ్యం తరాలు తెలపకుండానే అంత సమయం ఇవ్వకుండా జూన్ 4 న ఫలితాలు విడు దల చేశారన్నారు. గుజరాత్ లో ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత పురుషోత్తం రాయ్ తుషార్ బట్ అనే అధ్యాపకుడి సహకారంతో విద్యార్థుల నుంచి పది లక్షలు డబ్బులు వసూలు చేసి లీక్ చేశారనే వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేయకుండా అసలు లీక్ జరగలేదని చెబుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం నీట్ ఫలితాలు పరిశీలన చేస్తే గత 15 సంవత్సరాల కాలంలో 720 / 720 మార్కులు పొందినది కేవలం ఒకరూ లేదా ఇద్దరు మాత్రమే.. కానీ ఈ సంవత్సరం 69 మందికి మొదటి ర్యాంకు 720/720 మార్కులు వచ్చాయని, మరో సెంటర్ ప్రధానంగా హర్యానాలో ఒకే పరీక్ష సెంటర్లో 8 మందికి ఒకే సీరియల్ నెంబర్లు కలిగిన విద్యార్థులకు టాప్ ర్యాంకులు పొందడం, గ్రేస్ మార్కులను టైం ఎంత సమయం కోల్పోయారో అంతే మార్కులు పొందడం లాంటివి చూస్తే ఖచ్చితంగా అవకతవకలు జరిగాయని తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి స్పందించకపోవడం ఎన్‌టీఏ కూడా ఆందోళనల తర్వాతే స్పందించడం చూస్తుంటే నీట్ విద్యార్థుల పట్ల వీరికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్టే తెలుస్తోందని అన్నారు. నీట్ విద్యార్థుల భవిష్య త్తుతో చెలగాటమాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల బాధ్యత నుంచి ఎన్‌టీఏను తప్పించి నీట్ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించుకునే విధంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పరీక్షను మళ్లీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లీకేజీ వ్యవహారంపై ఎన్‌టీఏపై, ఉన్నతాధికారుల పె సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించి దోషు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) , సీఐటీయూ నాయకులు బాలకృష్ణ, ఆంజనేయులు, నరసింహులు, నరేష్, అంజి, తిరుపతన్న, రంగన్న లక్ష్మన్న సింగోటం , రాముడు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎడ్యుకేషన్ గద్వాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్ విద్య జిల్లా శాఖ అధికారి ఎం.హృదయరాజు చేతుల మీదుగా పాఠ్యపుస్తకాల పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం. హృదయరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తుందని, విద్యా ర్థులు సద్వినియోగం చేసుకొని చక్కగాచదువుకొని మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులు, అధ్యాపకులకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యా ర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బోరవెల్లి పవన్ కు మార్, కలీముల్లా గండి చెరువు శేఖర్, సీ. బాలకృష్ణ , ఎస్ . నరసింహులు, శేఖర్ , నాయక్ , శిరీష , వీరేశం , అనూష , రేణుక తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి : ప్రిన్సిపాల్



మల్దకల్ : ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకొని చదువులో రాణించాలని ప్రిన్సిపాల్ ఎం.రమేష్ లింగం కోరారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళా శాల ఇంటర్మీడియట్ మొదటి , ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాదాపు 2500 విలువ చేసి పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గి చదువు పట్ల ఆసక్తి కనబర్చే అవకాశం ఉందని అన్నారు.పాఠ్య పుస్తకాల ద్వారా విద్యను అభ్యసిస్తే అవగాహనతో కూడిన విద్య అంతుందని, రాబోయే కాలంలో నిర్వహించే ప్రవేశ పరీక్షలలో అన్ని రకాల ప్రశ్నలను సమాధానాలు రాయడానికి విద్యార్థులకు నై పుణ్యం పెంపొందుతుందని సూచించారు. ప్రైవేటు కళాశాల వైపు విద్యార్థులు వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలో చేరి క్రమం తప్ప కుండా వచ్చి విద్యను, పాఠ్యపుస్తకాలను, అనుభవజ్ఞుల అధ్యా పకుల సే వలు వినియోగించుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థానాలకు ఎదిగి వారి తల్లిదండ్రులు, కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండలంలోని పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ ఆల స్యం చేయ కుండా వెంటనే మల్దకల్ ప్రభుత్వ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులుగౌడ్, భాగ్యలక్ష్మి ,గోవర్ధన్ శెట్టి, తిమోతి, జయరాం, ఈఫ్తికర్, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలని..
ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని గ్రామపంచాయతీ వర్కర్లకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ... చాలి చాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వొత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మి కులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూయిస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలని, నెల నెల వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్స్‌ను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్‌లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదాని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామపంచాయతీ వర్కర్స్ రంగన్న సవరణ, ఆదాము, దేవరాజు, నరసింహులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు ఎస్ఐకి సన్మానం



గట్టు : మండల కేంద్రంలో నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన కేటీ మల్లేష్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు శాలు వాతో పా టుగా పూలమాలలతో సన్మాంచి స్వీట్లు తినిపించారు. ఈయన గతంలో వనపర్తి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ డిపార్ట్మెంట్ లో ఎస్సైగా పనిచేసి గట్టు మండలంకు ఎస్సైగా బదిలీపై గట్టు పోలీస్ స్టేషన్‌కి వచ్చారు .ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నారాయణపేట జిల్లాకు బదిలీ అయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ,హెడ్ కానిస్టేబుల్ తులసి రెడ్డి, కానిస్టేబుల్స్ నరసింహ, భీమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కామ్రేడ్ తారక్ నాథ్ వర్ధంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరా బాద్ సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద గురు వారం సామాజిక సేవా కార్యక్రమంలో భా గంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీ. రాజమౌళి, జీ. శేఖర్, ఎం రవి, పాండు రంగా తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పాఠశాలల్లో..
ప్రవేశాలల్లో విద్యార్థులకు ఎంపిక పోటీలు

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం ఐ డీ ఓ సీ లోని తన చాం బర్‌లో క్రీడా పాఠశాలలకు సంబంధించిన వాల్ పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఎనిమిది నుంచి తొమ్మిది ఏళ్లలోపు బాల బాలికలు క్రీడా పాఠశాలల్లో నాలుగవ తర గతిలో చేరేందుకు గద్వాలలోని ఇండోర్ మైదానంలో ఈ నెల 28న జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు 01.09.2015 నుంచి 31.08.2016 మధ్యన జన్మించిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, కుల ధృవీకరణ పత్రం, ఒరిజినల్ తో పాటు రెండు జతల జిరాక్స్ కాపీలతో పాటు 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, స్టాండింగ్స్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, 6 ,10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఈ నెల 28న ఉద యం 8:00 గంటల వరకు సంబంధిత ధ్రువ పత్రాలతో ఇండోర్ స్టేడియంలోని జిల్లా యువజన, క్రీడల అధికారికి రిపోర్టు చేయాలన్నారు. ప్రతి మం డలం నుంచి కనీసం 15 నుంచి 25 మంది బాల బాలికలు ఎంపిక పోటీలకు వచ్చేలా సంబంధిత మండల విద్యాధికారులు,వ్యాయామ ఉపాధ్యా యులు బాధ్యత వహించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభచాటిన విద్యార్థులకు జూలై నెలలో రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అక్కడ ఎంపికైన విద్యార్థులకు క్రీడా పాఠ శాలల్లో నాలుగవ తరగతిలో ప్రవేశం లభి స్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధి కారి జి ఇందిర, జిల్లా యువజన, క్రీడల అధికారి బీ. ఎస్. ఆనంద్, ఎస్. జీ. ఎఫ్. జిల్లా కార్యదర్శి జి తేందర్, ఎం.ఈ.ఓ. సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఉండవల్లి

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే సంతోషంగా జీవిస్తారని, ఆరోగ్యమే మహాభాగ్యమని అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే. విజయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లోని జిల్లా ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 19 సంవత్సరాలలోపు పిల్లలకి మాత్రాలు వేశారు. గ్రామంలోని పిల్లలందరికీ ఈ మందులు వేయించి ఆరో గ్యంగా ఉండేం దుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రిజ్వాన , మండలఅభివృద్ధి అధికారి జవాన్ ,ఎంపీపీ, స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



గట్టు : మండలంలోని చాగదోన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ నరసింహులు, హెచ్ఎం రుక్మతుల్లా , ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ అయ్య స్వామి, పంచాయతీ కార్యదర్శి మహేష్, హెల్త్ సూపం 'వైజర్స్, ఏఎన్ఎం , వైద్య సిబ్బంది , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు జడ్జీచే విచారణ జరిపించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్



మక్తల్ : నీట్, పేపర్ల లీకేజీ పై సుప్రీం కోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ అధ్యక్షత వహి ంచగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను ఉన్న దేశ ప్రధాని మోడీ స్పందించక స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థం అవుతున్నదని, ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్లకు కట్టినట్టుగా అర్థమయితున్న కనిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు,విద్యార్థులు సమాధానం సమాధానం చెప్పాలన్నారు .కేంద్రం ప్రభుత్వాన్ని నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులకు, దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు రాజు , అనిల్ , పీ వై ఎల్ నాయకులు మల్లేష్, వెంకటేష్ లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా శిక్షణ తరగతులను ..
జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నవ తెలంగాణ - అలంపూర్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను అలంపూర్ మండల కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 27, 28 తేదీలలో గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా క్లాసులకు జిల్లా నలుమూలల నుంచి కేవీపీఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కులం పరిష్కార మార్గాలు, మతం, మతోన్మాదం, రాజకీయ అర్థశాస్త్రం, సంఘం నిర్మాణం, పని పద్ధతులు అనే అంశాలపై క్లాసులు బోధించడం జరుగుతుందని తెలిపారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి అయ్యప్ప, నాయకులు సిద్దయ్య, మదిలేటి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి సంబంధించిన మ్యాన్‌హోల్ తెరచి ఉన్నందువల్ల ప్రమాదకరంగా మారిందని, పలుమార్లు ఆ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులకు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి మ్యాన్‌హోల్ ని మరమ్మతు చేసి మూసివేయాలని కోరుతున్నారు.

